**Eenadu**

# ఆర్‌బీఎస్‌కేలో ఖాళీలు ఆయుష్ వైద్యులతో భర్తీ

- ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం కింద మంజూరైన వైద్యుల నియామకాల్లో ఖాళీగా ఉన్న ఎంబీబీఎస్ వైద్యుల స్థానాలను ఆయుష్ వైద్యులతో భర్తీ చేయాలని తెలంగాణ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ ఆదేశించారు. గతేడు ఆగస్టులో 1330 ఉద్యోగాలను ఒప్పంద ప్రాతిపదికన నియమించుకోవడానికి ప్రభుత్వం అనుమతించినా.. ఇప్పటి వరకూ మెదక్ మినహా మరే జిల్లాలోనూ ప్రక్రియ పూర్తవలేదు. 9 జిల్లాల్లో కలిపి ఎంబీబీఎస్ పోస్టులు మొత్తం 280(పురుషులు 140+మహిళలు 140) ఉండగా.. పురుషుల్లో 68, మహిళల్లో 52 భర్తీఅయ్యాయి. ఈ నేపథ్యంలో మిగతా పోస్టులను ఆయుష్ వైద్యులతో భర్తీచేయాలని కమిషనర్ ఆదేశించారు.